Regd. No. H-18.

విడిప్రతి 30 పైసలు.

శుక్రవారం 30-7-71

షా ఫీ స్టోర్సు
స్వచ్ఛమైన వెన్న, నేయి
విక్రయించబడును.
టెలిఫోన్: 746
నెల్లూరు.
బ్రాంచీలు: కావలి, తిరుపతి.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 43 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 30

31-7-71 శనివారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
Istanbul
EXPRESS
ఇస్తాంబుల్ ఎక్స్‌ప్రెస్
గూఢచారి కలర్ చిత్రం.

# బ్రహ్మానందరెడ్డిగారి నిష్క్రమణ

## ఇప్పుడా? 1972 అనంతరమా?

## ఇప్పుడుకాకపోతే అసాధ్యమని తెలంగాణా నాయకుల భయం!

( మా హైదరాబాదు విలేఖరి )

తెలంగాణా ప్రజాసమితి నాయకులు ప్రత్యేక రాష్ట్రవాదాన్ని విడనాడినందుకు వారిని శిక్షిస్తున్నానని ముఖ్యమంత్రి శాసనసభలో ఏ ఉద్దేశంతో ప్రసంగించినప్పటికీ స్థానిక రాజకీయ వర్గాలుమాత్రం చేస్తున్నవ్యాఖ్య ఒకేవొకటి. బ్రహ్మానంద రెడ్డిగారికి ప్రస్తుతం ఢిల్లీ ప్రధానమంత్రి, తెలంగాణా సమస్యను శాశ్వతంగా పరిష్కరించివేయాలని చేస్తున్న కృషిని భంగపరచడమేనని అంటున్నారు.

> శ్రీహరికోటనుండి
>
> ### మేనక ప్రయాణం ఆగష్టు 15 తేదేనా?
>
> శ్రీహరికోట దీవులనుండి మొదటి సారిగా ప్రయోగించబడే 'మేనక' రాకెట్ క్షిపణికేంద్రందగ్గర కుంటాలో అసెంబుల్ చేయటానికి నక్కడకు లారీల మీద తీసుకొనివచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నవని, బహుశా ఆగష్టు 12 తేది నాటికి మేనకను శ్రీహరికోటకు తీసుకరావచ్చునని, రాగానే మూడురోజుల వ్యవధిలో 'మేనక' లాంచింగ్‌కు ఏర్పాట్లు పూర్తికాగలవని అంటున్నారు. అట్లా 12 తేదిలోగా అసెంబుల్ అయి రానిపక్షంలో మేనక ఆకాశప్రయాణం 15 తేది తర్వాత ఏదైనా వొక తేదిన జరగొచ్చునని తెలుస్తున్నది.

కాని తెలంగాణా నాయకులను రెచ్చగొట్టడమే ముఖ్యమంత్రి ఉద్దేశమైనట్లయితే, అందులో ఆయన కృతకృత్యులు కాలేదనే చెప్పాలి. ముఖ్యమంత్రి పై విధంగా మాట్లాడినప్పుడు నూకల రామచంద్రారెడ్డిగారు శాసనసభలోనే వున్నారు. రామచంద్రారెడ్డిగారు ఏమీ మాట్లాడదలంచలేదని ముఖ్యమంత్రి తరచితరచి చెప్పినప్పటికీ కూడా ఆయన నిగ్రహంగానే వున్నారు.

కాని డాక్టర్ చెన్నారెడ్డిగారు చక్కని వ్యాఖ్యానిమిచేశారు: 'బ్రహ్మానందరెడ్డిగారే మాకన్నా నిక్కమైన ప్రత్యేకవాదులుగా కనిపిస్తున్నా' రన్నారు.

తెలంగాణాలో విజృంభించిన ప్రత్యేక రాష్ట్రాందోళనను ముఖ్యమంత్రిగారు మొదటినుండి దాన్ని తమకు వ్యక్తిగతంగా వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమమని భావించారు. ఒకరకంగా అందులో నిజం లేకపోలేదు. ఉద్యమం చెలరేగినప్పుడు పదవిలోనున్న ఆంధ్ర నాయకుడు – విమర్శకు, దాడికి గురికాక తప్పదు. పరిష్కారాన్ని, ప్రతిపాదనలను రూపొందించడం జరుగుతున్న ఈ తరుణంలోకూడా లెజిస్లేచర్ పార్టీ నాయకత్వంలో మార్పు రావాలని ప్రజాసమితి నాయకులు కోరడంలోకూడా ఆశ్చర్యపడ నవసరం లేదు. ఉన్న ముఖ్యమంత్రి వైదొలగితేకదా తెలంగాణాకు చెందినవ్యక్తి ముఖ్యమంత్రి కాగలిగేది.


పైగా పదవి విషయంలో బ్రహ్మానంద రెడ్డిగారి రికార్డు పాఠకులకు తెలిసినదే. శాంతిభద్రతలు ఏర్పడిన తరువాత రాజీనామాచేసి తెలంగాణావ్యక్తికి అనుకూలంగా పార్టీ నాయకత్వంలో మార్పుకు దోహదం చేస్తామని తీర్మానం రూపంలో పార్టీ పేర్కొన్న తర్వాతకూడా రాజీనామా విషయం తలపెట్టడంలేదు బ్రహ్మానందరెడ్డిగారు. తెలంగాణాలో "దళిత వర్గా"లను ఎంత రెచ్చగొట్టినా కూడా మార్చి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెసుకు మెజారిటీ రాలేదు. అలాంటప్పుడు పార్టీ నాయకత్వంలో మార్పు రావాలని తెలంగాణా ప్రజాసమితి వారు, కాంగ్రెసు కేంద్ర నాయకులు భావించడంలో ఆశ్చర్యమేముంటుంది. పైగా ఎన్నికైన శాసనసభ్యులను తన కనుకూలంగా మార్చుకొనడంలో బ్రహ్మానంద రెడ్డిగారికున్న నైపుణ్యం ఎవరికి తెలియంది? అందుకే ప్రజాసమితి కాంగ్రెసులో విలీనమైపోయినా, తెలంగాణాకు ప్రత్యేక ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఏర్పడినా, పార్టీ నాయకత్వంలో అంటే ముఖ్యమంత్రి పదవిలో మార్పురావాలని ప్రజాసమితి నాయకులు పట్టుబట్టుతున్నారు.

ఒకప్పుడు బ్రహ్మానంద రెడ్డిగారు, రాష్ట్రసమైక్యతా పరిరక్షణకు, తెలుగు ప్రజల పురోభివృద్ధికి ఎంతటి త్యాగాన్నైనా చేస్తామని ప్రకటించారు. కాని ఈ రోజున రోజుకొక మంత్రి నాయకత్వాన ఢిల్లీకి రాయబారాలు వెళ్తున్నాయి. బ్రహ్మానంద రెడ్డిగారిని తొలగించ వద్దని ప్రధానిని నచ్చచెప్పడం ఈ ప్రతినిధి వర్గాల అభిమతం. అయితే నేటి రాజకీయాల్లో విశ్వాస పాత్రత ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే. ఈ రాయబారాలు వెళ్ళినవారిలో పలువురికి ఈ పని చేయడ మిష్టంలేదు. మరి వారు ఎవరి ప్రమేయం పైన వెళ్ళవలసి వచ్చిందో ఊహించడం కష్టంకాదు.

ఏమైనా ఇలా ప్రతినిధి వర్గాల ప్రయత్నంతో ప్రధానమంత్రి తమ అభిప్రాయాన్ని మార్చుకుంటా రనుకోవడం పట్టిభ్రమ. పైగా వీటిమూలంగా ఆమె బ్రహ్మానంద రెడ్డిగారిని తొలగించాలని అదివరకే నిర్ణయించుకొని ఉండినట్లయితే, అది ఇంకా బలపడుతుందేకాని తగ్గదు. ఎన్నికల ముందు నాయకత్వంలో మార్పు పార్టీ క్షేమానికి అనుకూలం కాదని ప్రదేశ్

—కొరవ 12వ పేజీలో

శ్రీహరికోట రాకెట్ కేంద్రంలో ముఖ్యమంత్రి



శ్రీహరికోట దీవుల్లోని రాకెట్ లాంచింగ్‌స్టేషన్ (షార్) సందర్శనార్థం ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు మొన్న జులై 13 తేది వచ్చినప్పుడు, షార్ ప్రాజెక్టు డైరెక్టరు శ్రీ హెచ్. జి. ఎస్. మూర్తి రాకెట్ కేంద్రానికి సంబంధించిన కొన్ని పత్రాలను వారికి చూపుతున్నారు. మన మంత్రి ఆ. సం. రె., జి. ప. ఛైర్మన్ మేగోర, ఎమ్మెల్సీ గు. రా. రె. ప్రభృతులుకూడా చిత్రంలో వున్నారు.

సత్తువకు సత్తువ, సలీసుకు సలీసు!

రైతులకు మంచి అవకాశం

ఐ. ఓ. ఎఫ్. సి. వారి

సహజ ఎరువు

వాడండి-పసిడిపంటలు పొందండి!

తవుడు భూమికి సత్తువని, అధికపంటకు దోహదకారి అని ఎక్కువమంది రైతులకు తెలియదనుకుంటాము. అనుభవంగల రైతులు చెప్తున్నది- భూమికి సహజమైన ఎరువు, పేడఎరువు కంటే అద్భుతంగా పనిచేసేది తవుడు అని చెప్తున్నారు. ఒకసారివాడిన మీకేతెలియగలదు.

50 కె. జి. ల బస్తా రూ. 4-50 లు మాత్రమే.

(టను రూ. 2-56 లు)

చాముండేశ్వరి ఫెర్టిలైజర్స్ అండ్ కంపెనీ

జేమ్సుగార్డెన్స్ (ఆత్మకూరు బస్‌స్టాండువద్ద) నెల్లూరు-2.

ఫోన్: 1001



వర్ధమానసమాజంవారు స్వర్గీయ వినుగ రామవరెడ్డి స్మారక సూచకంగా ఏర్పాటు చేసిన వేమన జయంతి సందర్భంగా ఈ పీఠి సన్మాన గ్రహీత శ్రీ నార్ల వెంకటేశ్వరరావుకు ఆనం వెంకటరెడ్డిగారు రెండు నూటపదహార్లు విలువగలిగిన పుస్తకాలను అందిస్తున్నారు. సమాజ కార్యదర్శి శ్రీ గోపీకూడా చిత్రంలో వున్నారు.

నెల్లూరులో వేమన జయంతి

# వేమన పద్యాలపై ఇంకా పరిశోధన జరగాలి!

## —నార్ల, ఆరుద్ర సూచనలు

స్వర్గీయ వినుగ రామవరెడ్డిగారి పేర విశేషా నెల్లూరు ప్రోగ్రెసివ్ యూనియన్ తరపున "వేమన జయంతి" చేయాలని ఆయన సోదరుడు వినుగ వట్టన్న ఏ శుభ ముహూర్తాన సంకల్పించాడో కాని, అప్పటి వరకు ప్రతిష్టా ఈజయంతిసభ నిండుగా జరుగుతున్నది; వొట్టి గాలికిపోయే వుపన్యాసాలుగాకుండా పోయి నేడు – వేమనను మొదట వెలికితెచ్చిన సి. ఆర్. రెడ్డిగారి ఆంగ్ల వ్యాసాలిని అచ్చొత్తించి విడుదల చేసారు; ఈ యేడు ఈ జయంతి సందర్భంగానే 'వేమన–పాశ్చాత్యులు' అనే వుత్తమ గ్రంథాన్ని వర్ధమాన సమాజంవారు పద్మశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారి విరాళంతో ప్రచురించిందారు. 16 తేది వాకాడులో ఆ గ్రంథావిష్కరణకూడా జరిగింది. బహుశా కాలం కల్పివస్తే వచ్చేయేడు వేమననుగూర్చి మరో పుస్తకాన్ని అచ్చు వేయించవచ్చునని ఆశించవచ్చునేమో.

ఈతూరి ఈ వేమన జయంతిని పురస్కరించుకునే మొన్న 10 తేది వాహినీవారి "యోగి వేమన" సినిమా ప్రదర్శనను ప్రత్యేకంగా కొత్తహాలులో ఏర్పాటుచేసారు సమాజంవారు. దాదాపు 25 వీళ్ళక్రితం తయారైన చిత్రమైనా ఇన్నేళ్ళ తర్వాతకూడా

—కొరవ 11 వ పేజీలో

# కూని రాగాలు

'లోకలిస్టు'

* అందర్నీ ఆకర్షిస్తున్న మైపాడు హత్యోదంతం
* వాస్తవమ్ము నార్లవారిమాట!

పోయిన సంవత్సరం సెప్టెంబరులో 'భార్యనూ ముగ్గురు కూతుళ్లను చంపి పెరట్లో పూడ్చిపెట్టిన వాక అస్సాం జిల్లా జడ్జి' హత్యల కథనాన్ని ఇంగ్లీషు 'ఇల్ స్ట్రేటెడ్ వీక్లీ' పత్రికనుంచి జమీన్ రైతులో పునర్ముద్రించిన సంగతి పాఠకులకు జ్ఞాపకముండే వుంటుంది. పెద్ద పత్రికల నుండి చిన్న పత్రికలవారు 'కాపీ' కొట్టడం అనేది ఈ దేశంలోనేకాదు విదేశంలోనూ నేరంకాదు. ప్రఖ్యాత జర్నలిస్టు స్వర్గీయ కోటంరాజు రామారావు అంతటాయనే వాకచోట అన్నాడు– Like stolen kisses stolen news items are sweet— అని. ఒక సంవత్సరం తిరిగే లోపల్నే అదే ఇల్ స్ట్రేటెడ్ వీక్లీ మైపాడు హత్యోదంతంగూర్చి జమీన్ రైతుపై కొంతకు కొంతైనా ఆధారపడవల్సివస్తుందని ఎవరు కలలు గన్నారు!

ఎక్కడో నెల్లూరు మారుమూల వల్లె మైపాడులో జరిగిన హత్యోదంతంపై బొంబాయిలోని ఇల్ స్ట్రేటెడ్ వీక్లీ ఎడిటర్ కుష్వంతసింగ్ గారు ఇంత శ్రద్ధానక్తులు ప్రదర్శించగలరని ఎవరుమాత్రంవూహించ గలిగారు? ఆశ్చర్యం, మైపాడులో నెల్లూరు యువతుల హత్య దేశవ్యాప్తంగా ఇంతటిన్యూస్ హంగ్రీ కలవగాని కల్గిస్తుం

—కొరవ 11 వ పేజీలో





53 వేల రూపాయల ఖర్చుతో పూర్తిచేయబడిన ముదివర్తి మంచినీటి పథకానికి సంబంధించిన ఓవర్ హెడ్ టాంకు; ఎక్కడోచూపు పెట్టి ఇక్కడ రిబ్బను కత్తిరిస్తున్న బి. వ. ఛేర్మన్ శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి; ఒకమవైపు వున్నవారు సర్పంచ్ శ్రీ దేవిరెడ్డి సుబ్బరామరెడ్డి.

# ముదివర్తి దప్పిక తీరింది– కురుగొండ గోడుగోడుమంటున్నది!

కోవూరు సమితిలో, దాదాపు పెన్నా నది గట్టునవున్న ముదివర్తి– 53 వేల రూపాయల మంచినీటి పథకాన్ని పూర్తి చేసుకొని, ప్రారంభోత్సవం జరుపుకొని మురిసిపోతుంటే; గూడూరు తాలూకాలోని కురుగొండ మంచినీటికోసం అలమటిస్తూ, నిద్రలేకుండా జాగారంచేస్తూ, గోడుగోడు మంటున్నది. కాకతాళీయంగా ఈ రెండు వార్తలు ఒక్కసారి రావడంవల్ల, ఈఆనంద నిర్వేదాలను ఒక్కచోట యిస్తున్నామేకాని,

## పల్లెలు

ఈ పోలికకు మరేప్రాధాన్యత లేదని మనవి చేసుకుంటున్నాము.

ముందు ముదివర్తి ప్రారంభోత్సవానికి పోదాం–

పక్కనేవున్న బొమ్మ చూస్తేనే మీకు తెలుస్తుంది, ముదివర్తి మంచినీటి పథకం ఎంత బ్రహ్మాండమైనదీ. దీనికి 53 వేల రూపాయలు ఖర్చయిందట; 6 వేల గాలన్లు పట్టే ఆకాశపు టాంకు (ఓవర్ హెడ్ టాంకు) నిర్మించబడింది. 3 వేల జనాభా గల ముదివర్తి దాహాన్ని ఇది పూర్తిగా తీరుస్తుందట. అంటే ఒక్క మంచినీటి సరఫరాకు మాత్రమే ముదివర్తి గ్రామంలోని పుట్టిన బిడ్డతో సహా – ప్రతిఒక్కరిమీద వ్యక్తిత్వం రూ 17–67 ల వంతున ఖర్చు పెట్టిందన్నమాట. ఇంతేకాదు – 13 వేల రూపాయల ఖర్చుతో నిర్మాణమైన పంచాయతీ కార్యాలయ భవన ప్రారంభోత్సవం కూడా ఈ సందర్భంలోనే జరిగింది. ఈ భవనం ప్రత్యేకత–సర్క్యులర్ ఆకారంలో గ్రంథాలయ వసతి కల్గివుండడం. మంజూరులు, మెషర్మెంట్లు వగైరా వగైరా అడ్డంకులను అధిగమించి ఈ రెండు భారీ నిర్మాణాలను రెండుమాసాలలోనే పూర్తిచేయగలగడమనేది గొప్పసంగతే. అందుకు సర్పంచ్ శ్రీ దేవిరెడ్డి సుబ్బరామరెడ్డిని అభినందించి తీరవలసిందే.

పెద్దదానికి – అంటే, 53 వేల రూపాయల వాటర్ స్కీమ్ కు బి. వ. ఛేర్మన్ శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి; చిన్నదానికి, అంటే స్కూలు భవనానికి, సమితి ప్రెసిడెంటు శ్రీ కాటంరెడ్డి వెంకటరామరెడ్డి ప్రారంభోత్సవాలు జరిపారు. అధ్యక్షత విషయంలో నర్కస్ తాడుమీద నడవాలను కున్నట్లున్నారు కాని, అది జరిగినట్లులేదు. ఒక కార్యక్రమానికి శ్రీ ఆనం వెంకటరెడ్డి, ఇంకో కార్యక్రమానికి శ్రీ రేబాల దశరథరామరెడ్డి అధ్యక్షులని ఆహ్వానాల్లో వేశారు; ఆఖరుకు రెంటికీ కలసి శ్రీ ఆర్. ఎల్. రెడ్డిగారు అధ్యక్షత వహించారు. ఆర్. ఎల్. రెడ్డిగారి వదాన్యత దానధర్మాల్లోనేకాదు; వారి బొదార్యం ఇటువంటి అవసరసందర్భాల్లోకూడావెల్లడవుతుంటుంది. ఆయనవివాదరహితుడుగదా!

—కొరవ 12 వ పేజీలో

PHILIPS


# మోసపోవద్దు!!!

4 అడుగుల ఫిలిప్సు ట్యూబులైటు ఫిట్టింగులు & బల్బులు

డూప్లికేటు ఫిట్టింగులు మార్కెటులో అమ్మబడుచున్నవి.
గమనించిన ఒరిజినలు ఫిట్టింగులకు డూప్లికేటు ఫిట్టింగులకు భేదము గమనించవచ్చును.

| | | |
|---|---|---|
| | ఒరిజినలు ఫిట్టింగుపెల (టాక్సుతోసహా) | రూ. 38.00 |
| అయితే | డూప్లికేటు ఫిట్టింగు వెల | రూ. 26.00 లే |

అయినా, రూ. 36–00 లకు అమ్ముచున్నారు.
ఒరిజినల్ ఫిట్టింగులను ఫిలిప్సు ఆథరైజుడు డీలర్సువద్దనే కొనండి.



MAJOR Rs. 600
Taxes: Extra.

నెల్లూరు ఆథరైజుడు డీలర్సు:
సాయినాథ్ అండ్ కో.,
ట్రంకురోడ్డు - నెల్లూరు.

